ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 26.11.2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ సాధించేందుకు రాజ్యాంగంలోని సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సోదరభావం అనే సూత్రాల నుండి ప్రేరణ పొందిందని ఉప రాష్ట్రపతి CP రాధాకృష్ణన్ అన్నారు.

2. హైదరాబాద్, శంషాబాద్ లో ఫ్రాన్స్ కు చెందిన సాఫ్రాన్ సంస్థ మెయింటనెన్స్ రీపేర్ ఓవరాల్ MRO సౌకర్యాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు వర్చువల్‌గా ప్రారంభించారు.

3. 'సింటర్‌డ్ రేర్ ఎర్త్ పర్మినెంట్ మాగ్నెట్' తయారీని ప్రోత్సహించేందుకు 7 వేల 280 కోట్ల రూపాయలు వెచ్చించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

4. గువహతిలో జరిగిన రెండో క్రికెట్ టెస్ట్‌మ్యాచ్లో భారత జట్టు ఓడిపోవడంతో దక్షిణాఫ్రికా 2-0తో సిరీస్ ను దక్కించుకుంది.

**EVE. VP-CONSTITUTION DAY**

వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ సాధించేందుకు రాజ్యాంగంలోని సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సోదరభావం అనే సూత్రాల నుండి ప్రేరణ పొందిందని ఉప రాష్ట్రపతి CP రాధాకృష్ణన్ అన్నారు. ఈరోజు ఢిల్లీ అసెంబ్లీలో జరిగిన రాజ్యాంగ దినోత్సవ వేడుకల సందర్భంగా ఉప రాష్ట్రపతి కాఫీ టేబుల్ పుస్తకాన్ని విడుదల చేస్తూ , రాజ్యాంగం మేధస్సు నుండి పుట్టిందని ,

ఇది భారతదేశ ఆత్మ అని అన్నారు. ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడం, దేశంలోని 25 కోట్లకు పైగా ప్రజలను పేదరికం నుండి బయటకు తీసుకురావడం ద్వారా దేశం ఇటీవల సాధించిన విజయాలను రాధాకృష్ణన్ ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా, ప్రభృతులు హాజరయ్యారు.

**NSD**

**PM-SAFRAN:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు హైదరాబాద్, శంషాబాద్ లోని అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ఫ్రాన్స్ కు చెందిన అతిపెద్ద సాఫ్రాన్ సంస్థ మెయింటనెన్స్ రీపేర్ ఓవరాల్ MRO సౌకర్యాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ ... భారత్ లో ఎయిర్ క్రాఫ్ట్ ఇంజన్ విడి భాగాల రూపకల్పన జరిగేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆ సంస్థను కోరారు. ఇటువంటి ప్రయత్నాల కోసం భారత్ లోని విస్తతమైన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల నెట్ వర్క్ లో పని చేస్తున్న యువకుల ప్రజ్ఞా పాటవాలు మద్దతుగా నిలుస్తాయని అన్నారు. ప్రొపల్షన్ డిజైన్ తయారీలో భారత్ లో ఉన్న నైపుణ్య అవకాశాలను సాఫ్రాన్ ఎరో స్పేస్ వినియోగించుకోవాలని ప్రధానమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ... బెంగళూరు-హైదరాబాద్ ను డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ కారిడార్ గా ప్రకటించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు. అటువంటి చర్య వికసిత్ భారత్ లక్ష్యాలను అందుకోవడంలో సహాయపడుతుందని అన్నారు. పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... ఎయిర్ క్రాఫ్ట్ నిర్వహణ కార్యకలాపాలకు భారత్ అత్యంత అనుకూలమైన గమ్యం కాగలదని అన్నారు. సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా నగరంలో తన కార్యక్రమాలను 2026 నుండి ప్రారంభిస్తుంది.

**MSL**

**CAG:**

భారత కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ సంజయ్ మూర్తి హైదరాబాద్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఫైనాన్షియల్ ఆడిట్ ను ప్రారంభించారు. ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ - అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా ఆర్థిక ఆడిట్‌ల ఆధునీకరణను నడిపించడానికి దోహదపడుతుంది. సిమ్లాలోని నేషనల్ అకాడమీ ఆఫ్ ఆడిట్ అండ్ అకౌంట్స్ డైరెక్టర్ జనరల్ ఆధ్వర్యంలో స్థాపించబడిన ఈ కేంద్రం , ఆర్థిక ఆడిటింగ్ రంగంలో అకాడమీ సామర్థ్యాలను బలోపేతం చేస్తుందని సంజయ్ మూర్తి అన్నారు. సాంకేతికతను ఉపయోగించి వేగవంతమైన , మరింత సమర్థవంతమైన ఆర్థిక ఆడిట్‌లను అందించడంపై కేంద్రం దృష్టి సారిస్తుందని అన్నారు.

-----MSL

**PREZ- SUPREME COURT (EARLY)**

భారత రాజ్యాంగం - జాతీయ ఇతిహాసం, దాని నిబంధనలను పాటించడం ప్రతి ఒక్కరి విధి అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో సుప్రీంకోర్టు నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఉద్దేశించి రాష్ట్రపతి ఈ విషయం చెప్పారు. పిల్లలకు కూడా రాజ్యాంగం గురించి అవగాహన కల్పించాలని ఆమె కోరారు.

**NSD**

**CABINET DECISIONS**

'సింటర్డ్ రేర్ ఎర్త్ పర్మినెంట్ మాగ్నెట్స్ తయారీని ప్రోత్సహించేందుకు 7 వేల 280 కోట్ల రూపాయలు వెచ్చించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీని ద్వారా ఏడాదికి 6 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సాయంత్రం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ కేంద్ర సమాచార, ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్ ... విద్యుత్ వాహనాలు, పునరుత్పాదక ఇంధనం, ఎలక్ట్రానిక్స్ ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో ఈ మాగ్నెట్స్ ముఖ్యమైనవని తెలిపారు.

**S/B … VAISHNAV**

పుణె మెట్రో రైలు ప్రాజెక్ట్ రెండవ దశకి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపిందని మంత్రి చెప్పారు. ఈ ప్రాజెక్ట్ ఐదు సంవత్సరాల లోపు దాదాపు 9 వేల 857 కోట్ల రూపాయల

అంచనా వ్యయంతో పూర్తవుతుందని అశ్విని వైష్ణవ్ చెప్పారు.

**NSD**

**AADHAAR:**

ఆదార్ డేటా బేస్ లో ఖచ్చితత్వాన్ని పాటించే క్రమంలో యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటి ఆఫ్ ఇండియా UIDAI దేశ వ్యాప్తంగా 2 కోట్లకు పైగా మరణించిన వ్యక్తుల ఆధార్ నంబర్లను తొలగించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు రిజిస్ట్రర్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి ఈ సమాచారాన్ని సంస్థ సేకరించిందని ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇప్పటిదాకా ఒకరికి కేటాయించిన ఆదార్ నంబర్ ను మరొకరికి కేటాయించడం జరగలేదని తెలిపింది. ఒక వ్యక్త మరణించినట్లైతే ఆ వ్యక్తి ఆదార్ నంబర్ ను తొలగించడం ద్వారా వ్యక్తి గుర్తింపును దుర్వినియోగం చేసి మోసాలకు పాల్పడి సంక్షేమ పథకాల లబ్దిని పొందకుండా చేయవచ్చని తెలిపింది. కుటుంబంలో ఎవరైనా మరణిస్తే సంబంధిత వ్యక్తి అధికార మరణ ధృవీకరణ పత్రాన్ని కుటుంబ సభ్యులు మై ఆదార్ పోర్టల్ ద్వారా పొందుపరచాలని విజ్ఞప్తి చేసింది.

**NSD**

## PM - MANN KI BAAT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ నెల 30వ తేదీ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 128వ సంచిక. ఈ కార్యక్రమానికి సంబంధించి తమ ఆలోచనలను, సూచనలను ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 1800-11-7800, నరేంద్ర మోడీ యాప్ లేదా మైగవ్ ఓపెన్ ఫోరం ద్వారా ఆన్‌లైన్‌లో పంచుకోవచ్చు. ప్రజలు – 1-9-2-2 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి, SMSలో వచ్చిన లింక్‌ను అనుసరించి ప్రధానమంత్రికి నేరుగా తమ సూచనలను ఈ నెల 28వ తేదీ వరకు తెలియజేయవచ్చు.

**NSD**

**TEST CRICKET**

గువహతిలో జరిగిన రెండో క్రికెట్ టెస్ట్‌మ్యాచ్లో భారత జట్టు ఓడిపోవండతో దక్షిణాప్రికా 2-0తో సిరీస్ ను దక్కించుకుంది . 549 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో బరిలోకి దిగిన భారత్ చివరి రోజు 140 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో దక్షిణాఫ్రికా భారత్ పై 408 పరుగులతో గెలిచింది. భారత్ తరఫున రవీంద్ర జడేజా 54 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. దక్షిణాఫ్రికా ఆఫ్ స్పిన్నర్ - సైమన్ హార్మర్ 6 వికెట్లు పడగొట్టాడు. దక్షిణాఫ్రికా జట్టు - టెస్టుల్లో భారత్‌పై అత్యధిక పరుగుల తేడాతో అతిపెద్ద విజయాన్ని నమోదు చేసింది.

**NSD**

**DAY-IMD WEATHER**

పంజాబ్, అస్సాం, మేఘాలయ, హిమాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు పొగమంచు కమ్ముకుంటుందని వాతావరణ శాఖ తెలిపింది. అండమాన్, నికోబార్ దీవులలో ఉరుములతో కూడిన భారీ నుండి అతి భారీ వర్షా లు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. కేరళ, మాహే, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లోని కొన్ని ప్రాంతాలలో కూడా ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

**NSD**

**BS EP-1 26/11/2025**

**PREZ- SUPREME COURT (EARLY)**

President Droupadi Murmu has said that Constitution of India is country's national epic and following its provisions is everyones' duty. The President said this while addressing the Constitution Day celebrations organized by the Supreme Court in New Delhi today. She emphasized that children should also be made aware about the Constitution.

**<><> Bhanu/ Anand 1808**

**MN EP-I 26-11-2025**

**EVE. VP-CONSTITUTION DAY**

Vice President CP Radhakrishnan today said that the country's journey towards a Viksit and Atmanirbhar Bharat is inspired from the constitutional principles of equality, justice, liberty and fraternity. While releasing the Coffee Table Book during the Constitution Day Celebrations at Delhi Assembly today, the Vice President said that the constitution was

born out of intellect and is the soul of India. Mr Radhakrishnan lauded the country's recent achievements of becoming the fourth largest economy in the world and for drifting over 25 crore people out of the poverty in the country. The book is based on country's legislative journey.

**BYTE - VP (GNR MAIL)**

The event was also attended by Delhi Lieutenant Governor Vinai Kumar Saxena and Delhi Chief Minister Rekha Gupta.

<><><>**SAMARTH/1755**

**MN EP-I 26-11-2025**

**CABINET DECISIONS**

Cabinet today approved the Scheme to Promote Manufacturing of Sintered Rare Earth Permanent Magnets with a financial outlay of 7 thousand 280 crore rupees. This first-of-its-kind initiative aims to establish six thousand metric tonnes per annum of integrated Rare Earth Permanent Magnet manufacturing in the country. Briefing media in New Delhi this evening, Information and Broadcasting Minister Ashwini Vaishnaw highlighted that Rare Earth Permanent Magnet are one of the strongest types of permanent magnets and are vital for electric vehicles, renewable energy, electronics, aerospace, and defence applications. He added that the scheme will support the creation of integrated manufacturing facilities, involving conversion of rare earth oxides to metals, metals to alloys, and alloys to finished Rare Earth Permanent Magnet.

**(S/B ASHWINI VAISHNAW)**

Driven by the rapidly growing demand from electric vehicles, renewable energy, industrial applications, and consumer electronics, country's consumption of Rare Earth Permanent Magnet is expected to double by 2030. At present, country's demand for Rare Earth Permanent Magnet is met primarily through imports. With this initiative, the country will establish its first ever integrated Rare Earth Permanent Magnet manufacturing facilities. This will generate employment, strengthen self-reliance and advance the nation's commitment to achieve Net Zero by 2070. The total duration of the scheme will be seven years from the date of award, including a two year gestation period for setting up an integrated Rare Earth Permanent Magnet manufacturing facility. The scheme envisions allocating the total capacity to five beneficiaries through a global competitive bidding process.

The Union Minister said that Cabinet has also given its nod to Pune Metro Rail Project Phase-2. He said government has approved Line 4 (Kharadi-Hadapsar-Swargate-Khadakwasla) and Line 4A (Nal Stop-Warje-Manik Baug) under Phase-2 of the Pune Metro Rail Project. Mr Vaishnaw said the project will be completed within five years at an estimated cost of around 9 thousand 857 crore rupees.

**(S/B ASHWINI VAISHNAW)**

**<><>Anand/Ph/Suparna/1627 hrs**

**MN EP-I 26-11-2025**

**EVE. UIDAI - AADHAR DEACTIVATION**

The Unique Identification Authority of India (UIDAI) has deactivated over two crore Aadhaar numbers of deceased individuals as part of a nationwide clean-up effort to maintain the continued accuracy of the Aadhaar database. The Ministry of Electronics and Information Technology said that UIDAI sourced this data from Registrar General of India, States and Union Territories. It added that no Aadhaar number is ever re-assigned to another individual.

The Ministry said that in case of the death of a person, it is essential that his or her Aadhaar number is deactivated to prevent potential identity fraud, or unauthorised usage of such Aadhaar number for availing welfare benefits. Meanwhile, UIDAI has asked Aadhaar number holders to report the death of their family members on myAadhaar Portal after obtaining their death certificate from the death registering authorities. The authority had launched a facility earlier this year named 'Reporting of death of a family member' on the myAadhaar Portal for deaths registered in 25 states and Union Territories presently using Civil Registration System.

**<><>SAMARTH/1602 HRS**

**NEELAM DP-1 26.11.2025**

**DAY-IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast forecast cold wave conditions at isolated places of Punjab and Fog at isolated pockets over Assam, Meghalaya and Himachal Pradesh today. According to IMD, heavy to very heavy rainfall along with thunder squalls is expected over the Andaman and Nicobar Islands. Parts of Kerala, Mahe, Tamil Nadu,

Puducherry and Karaikal are also expected to witness moderate to heavy rainfall during the day.

**<><>AMAN/1355**

**NEELAM DP-II 26-11-25**

**TEST CRICKET**

India lost to South Africa by 408 runs in the second test in Guwahati to complete a 2-0 series sweep today. Chasing a target of 549, India were all out for 140 on the final day of the match. For India, Ravindra Jadeja was the top scorer with 54 runs. Off-spinner Simon Harmer claimed six wickets for South Africa. South Africa also set a new record, registering their biggest win, by margin of runs, over India in Tests. Moreover, this is the second Test series win for the Proteas in India and first in 25 year. It was the Hansie Cronje-led side who did it first in 2000. Now Temba Bavuma joined him and kept his unbeaten Test record intact as skipper.

**<><><> SUDHA/IANS/ 1353 HRS**